# దేవుని రాజ్యము అనే స్వాస్థ్యము

## The Inheritance of God's Kingdom

**ఉద్దేశము**: భౌతిక మరణం, పునరుత్థానం మరియు తీర్పు అనువాటి ద్వారా మన జీవితాలలోని ఆటంకములన్నీ తీసివేయబడిన తరువాత మాత్రమే విశ్వాసంగల క్రైస్తవులమైన మనం దేవుని పరిపాలనను ఎట్లు మన స్వంతంచేసుకుంటామో చూపించుట.

### ఉపోద్ఘాతము

*మరియు మీ మనోనేత్రములు వెలిగింపబడినందున. ఆయన మిమ్మును పిలిచిన పిలుపువల్లనైన నిరీక్షణ యెట్టిదో, పరిశుద్ధులలో ఆయన స్వాస్థ్యము యొక్క మహిమైశ్వర్యమెట్టిదో, ఆయన క్రీస్తునందు వినియోగపరచిన బలాతిశ యమునుబట్టి విశ్వసించు మనయందు ఆయన చూపుచున్న తన శక్తియొక్క అపరిమితమైన మహాత్మ్య మెట్టిదో, మీరు తెలిసికొనవలెనని, మన ప్రభువైన యేసుక్రీస్తుయొక్క దేవుడైన మహిమ స్వరూపియగు తండ్రి, తన్ను తెలిసికొనుట యందు మీకు జ్ఞానమును ప్రత్యక్షతయును గల మనస్సు అనుగ్రహించునట్లు, నేను నా ప్రార్థనలయందు మిమ్మునుగూర్చి విజ్ఞాపన చేయుచున్నాను.* *ఎఫెసీ. 1:17-19*

పరిశుద్ధులలో ఆయన స్వాస్థ్యము యొక్క మహిమైశ్వర్యము దేవుని రాజ్యము అను మన స్వంత స్వాస్థ్యమునకు ఎంతో సన్నిహిత సంబంధము కలిగియున్నది. మన స్వాస్థ్యమును గూర్చి మనము బాగుగా వెలిగింపబడగలుగునట్లు యీ పాఠములో ప్రయోగింపబడిన కొన్ని గ్రీకు మాటలను వాటికి సంబంధించిన తెలుగు పద జాలములను పరిశీలించుదము. అలాగే, డబ్ల్యు. ఇ.వైన్ వ్రాసిన గ్రీకు నిఘంటువు నుండి వాటి నిర్వచనములను వాటితోపాటు అవి వాడబడిన లేఖనభాగములను వరుసగా వ్రాయుదము.

ఎ. స్వతంత్రించుకొనుట: క్లెరోనోమియో KLERONOMEO దీని భావమేమనగా చీట్లద్వారా భాగము సంపాదించుట మత్తయి 19:29; 25:34; మార్కు 10:17; 1 కొరింథీ. 6:9, 15:50; ప్రకటన. 21:7.

బి. స్వాస్థ్యము: క్లెరోస్, KLEROS. మొత్తముగా సంపాదించినది అనియుపరిశుద్ధులకు దేవుడు కృప చేత నిర్ణయించినదియు అని అర్థము. అపొ. కార్య. 26:18; కొలస్సీ. 1:1,2.

సి. స్వాస్థ్యము, క్లెరోనోమియు, KLERONOMIA (నామవాచకము). ఒకభాగము, సక్రమముగా చెప్పవలెననిన సాస్థ్యముగా పొందిన ఆస్తి, (ఒకస్వాస్థ్యము) అందువలన చీట్లద్వారా సంపాదించిన భాగము. స్వాధీనమైన సంపద. మత్తయి 21:38; అపొ. కార్య. 7:5; 20:32; ఎఫెసీ. 1:14,18; 5:5; కొలస్సీ. 3:24; హెబ్రీ. 9:15; 1 పేతురు 1:4.

డి. వారసుడు: క్లెరోనోమోస్, KLERONOMOS (నామవాచకము) భాగము లేక పాలు సంపాదించిన వాడు. మత్తయి 21:38; రోమా. 8:17; గలతీ. 3:29; 4:7; యాకోబు 2:5; తీతు 3:7.

ఇ. వారసుడు: క్లెరోనోమియో KLERONOMEO (క్రియారూపకము). వారసుడగుట గలతీ. 4:30; హెబ్రీ. 1:14.

ఎఫ్. రాజ్యము: బాసిలియా, BASILEIA సార్వభౌమాధికారమును రాజ్యాధి కారము, పరిపాలన మొదలగు వాటిని తెలియజేయును. మత్తయి 3:2; 16:19; 25:34; రోమా 14:17; యాకోబు 2:5.

విశ్వాసులైన క్రైస్తవుల యొక్క దేవుని రాజ్యము అను స్వాస్థ్యమును గూర్చి యీ పాఠములో మనము చదువుకొందుము. నిత్యజీవము అను మన స్వాస్థ్యమును గూర్చి తరువాత పాఠములో పరిశోధన చేయుదము. రెండును మన స్వాస్థ్యమునకు సంబంధించినవే ఏలయనగా మత్తయి 25:34లో రాజ్యమును స్వతంత్రించు కొనిన వారు మత్తయి 25:46లో నిత్య జీవములోనికి వెళ్ళిన నీతిమంతులైయున్నారు. దేవుని ప్రేమించు వారికి జీవకిరీటము వాగ్దానము చేయబడినదని యాకోబు చెప్పెను (యాకోబు. 1:12, 2:5). అలాగుననే అతడు మనము రాజ్యవారసులమని కూడా చెప్పెను. అయినను తీర్పులో రాజ్యమును మనము స్వతంత్రించుకొనునపుడు పొందు డానికిని, జీవమును మనము స్వతంత్రించుకొనునపుడు పొందుదానికిని గల భేదము మన పఠములో రెండు వేరు వేరు పాఠములుగా చదువుకొన ఆదేశించునట్లు అది కావలసినంత భిన్నత్వమును కలిగియున్నది. తత్ఫలితముగా, మన స్వాస్థ్యమును గూర్చి మనము రెండు పాఠములు సిద్ధము చేయుదము.

### పాఠము

*అప్పుడు రాజు తన కుడివైపున ఉన్నవారిని చూచి - నా తండ్రిచేత ఆశీర్వదింపబడిన వారలారా, రండి లోకము పుట్టినది మొదలుకొని మీకొరకు సిద్ధపరచబడిన రాజ్యమును స్వతంత్రించుకొనుడి.*
*మత్తయి 25:34*

*నా ప్రియ సహోదరులారా, ఆలకించుడి ఈ లోక విషయములో దరిద్రులైనవారిని విశ్వాసమందు భాగ్యవంతులుగాను, తన్ను ప్రేమించువారికి తాను వాగ్దానము చేసిన రాజ్యమునకు వారసులుగాను ఉండుటకు దేవుడేర్పరచుకొనలేదా?* *యాకోబు 2:5*

పై లేఖనములలో స్వతంత్రించుకొనుట, వారసుడు అను తెలుగు మాటలు ఏ గ్రీకు మాటలలో నుండి తర్జుమా చేయబడినవో అవి నేటి మన న్యాయ వ్యవస్థలో ఎట్లు వాడబడు చున్నవో అదేరీతిలో అవి వాడబడినవి. మరియొక విధముగా చెప్ప వలెననిన, మన యొక్క తాత

గారి ఆస్తిని ఆయన మరణకాలమునందు వారసునిగా మనము స్వతంత్రించుకొనిన యెడల మన స్వంతంగా ఉపయోగించుకొనునట్లు దానిని పొందుదుము. దేవుని రాజ్యమును మనము స్వతంత్రించుకొనునపుడు మన స్వంతముగా మనము పొందబోవు దానినంతటిని సంపూర్ణముగా అర్థము చేసికొన సమర్థులము కాలేకపోయినప్పటికిని మన స్వాస్థ్యము యొక్క ఒక అంశము మనము అభినందించగలము. రాజ్యము అని తర్జుమా చేయబడిన " బేసిలియా"BASILEA అను గ్రీకు మాట యొక్క మూల భావము అధికారము, ప్రభుత్వము లేక పరిపాలన అయినందున, దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనుట అను విషయములో మనకు అర్థము ఏమియిచ్చునో దానిని గ్రహించగలము. దేవుని పరిపాలనను మన స్వంతము చేసికొందుము. "తమ మార్గము నేర్పరచుకొనుట నరుల వశములో" లేనందున, మనము పరలోకమున ప్రవేశించినపుడు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొన అవసర మున్నది. అట్లు కానియెడల భూమి మీద జరిగినట్లు కొన్ని మారులు దేవుని స్వాధీన ములో నుండి కొద్దిగా తప్పుకొందుము (యిర్మీయా 10:23).

ముందుగా మేము అడుగగోరు ప్రశ్నయిదే: క్రీస్తునందు యిప్పటి మన దేవుని రాజ్య పౌరసత్వమునకును, తీర్పులో మన స్వాస్థ్యమును పొందిన తర్వాత యిదే రాజ్య పౌరసత్వమునకు గల భేదమేమి? దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనబోవు వారు నూతనముగా జన్మించియుండిన వారిలో నుందురు (యోహాను 3:3-8). నూతన ముగా జన్మించియుండిన మనము సత్యమునకు విధేయులమైనందున మిక్కటమైన సహోదర ప్రేమ కలుగునట్లు మనమనస్సులను పవిత్రపరచు కొనిన వారము (1 పేతురు 1:22,23). కొలస్సయ క్రైస్తవుల వలె మనమును దేవుని ప్రియ కుమారుడైన యేసుక్రీస్తు రాజ్యములోనికి ప్రవేశించియుంటిమి. సత్యవాక్యమును విని, దేవుని రాజ్యమందలి కుమారత్వ నిరీక్షణను గూర్చి వినినదాని యందు విశ్వాసమును, మారుమనస్సును పెంపొందించుకొని, మన పాపముల కొరకు మనము బాప్తిస్మము పొందిన తరువాతనే ఇదంతయును సంభవించినది (కొలొస్స. 2:9-13). నూతనముగా జన్మించని వారికి స్వాస్థ్యమును గూర్చి వాగ్దానము చేయుమని యేసు ఉపదేశకులకును, సువార్తి కులకును ఆజ్ఞ ఇచ్చియుండలేదు. అయినను, తీర్పరులుగా కూడా ఆయన మనలను నియమించియుండలేదు. యేసు యిపుడు దేవుని రాజ్యమునేలు రాజు అయినా కాలము అంతమగునపుడు, రాజ్యమునకు ఆయన తీర్పు తీర్చిన తరువాత, తండ్రియైన మన దేవునికి రాజ్యమును ఆయన అప్పగించును (1 కొరింథీ. 15:24). అయితే మన మెరిగినట్లుగా సంఘమును ఆయన అప్పగింపడు, తీర్పు తరువాత సంఘము దేవుని నిత్య రాజ్యపౌరులవుతారు.

క్రైస్తవులమైన మనము, స్వతంత్రించుకొన నిరీక్షించు దేవుని రాజ్యపు పౌరులమే. కాని మన విశ్వాసమునందు సద్గుణమును. సద్గుణమునందు జ్ఞానమును, జ్ఞానము నందు ఆశా నిగ్రహమును, ఆశా నిగ్రహమునందు సహనమును, సహనమునందు భక్తిని, భక్తియందు సహోదర ప్రేమను, సహోదర ప్రేమయందు దయను (లేక దైవ ప్రేమను) అమర్చుకొనుటకు పరిశుద్ధాత్ముని సహాయము చేయనీయనిదే, దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనలేము (2 పేతురు 1:5-7). "...ఆలాగున మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు యొక్క నిత్య రాజ్యములో ప్రవేశము మీకు సమృద్ధిగా అనుగ్రహింపబడునని" పేతురు చెప్పెను (2 పేతురు 1:11). ఈ సందర్భము నందు క్రీస్తు సంఘమే దేవుని నిత్య రాజ్యములోనికి ప్రవేశమైయున్నవి. అయితే అదే సమయమందు మనము పరిశుద్ధులతో పాటు సహ పౌరులమును దేవుని యింటి వారమునైయున్నాము (ఎఫెసీ. 2:19). తోమా వలె మనము కూడ "నా ప్రభువా! నా దేవా" అని చెప్పగలము (యోహాను 20:26).

దేవుని జ్ఞానమునకు విరోధముగా నుండు ప్రతి విధమైన ఆలోచనను, ఆటంక ములను పడద్రోసి నాశనముచేయు విధానములో మనమిప్పుడున్నాము. ప్రతీ ఆలోచన క్రీస్తుకు చెరపట్టుచున్నాము (2 కొరింథీ. 10:5). "ఉత్తమమును, అనుకూలమును సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు" ఈ లోక మర్యాదను అనుసరింపక మనస్సుమారి నూతనమగుట వలన రూపాంతరము చెందినవారము (రోమా. 12:1,2). ఈ విధముగా దేవుని చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమి యందును నెరవేరును (మత్తయి 6:10). మనము దేవుని రాజ్యములోనున్నాము, ఏలయనగా దేవుని రాజ్యము మన మధ్యనేయున్నది. అనగా దేవుని పరిపాలన, జీవము మన జీవితములపై ప్రభావము చూపును. ఈ క్రింది లేఖనములో యేసు చెప్పిన సంగతి యిదే.

*దేవుని రాజ్యమెప్పుడు వచ్చునని పరిసయ్యులు ఆయన నడిగినప్పుడు ఆయన -దేవుని రాజ్యము ప్రత్యక్షముగా రాదు. ఎందుకనగా ఇదిగో దేవుని రాజ్యము మీ మధ్యనే యున్నది గనుక, ఇదిగో యిక్కడనని, అదిగో అక్కడనని చెప్ప వీలుపడదని వారికి ఉత్తర మిచ్చెను. లూకా 17:20,21*

పౌలు చెప్పినట్లు "*మన పౌరస్థితి పరలోకమందున్నది అక్కడ నుండి ప్రభువైన యేసుక్రీస్తు అను రక్షకుని నిమిత్తము కనిపెట్టుకొనియున్నాము సమస్తమును తనకు లోబరచుకొనజాలిన శక్తిని బట్టి ఆయన మన దీనశరీరమును తన మహిమ గల శరీరమునకు సమరూపము గలదానిగా మార్చును*"(ఫిలిప్పీ. 3:20, 21). మనమిప్పుడు దేవుని రాజ్య పౌరులమైయున్నను, యిప్పుడు ఆ రాజ్యమును స్వతంత్రించు కొనలేము. ఏలయనగా మనమింకను రక్తమాంసములతోనే యున్నాము (1 కొరింథీ. 15:50). మనము దేవుని రాజ్య పౌరులమే, కాని దానిని మనము స్వతంత్రించుకొనలేము. అనగా దేవుని యొక్క అధికారమును పూర్తిగా మన స్వంతముగా కలిగి యుండలేము. ఏలయనగా మన ప్రస్తుత శరీరము మన చిత్తమునకు ఆటంకముగా నున్నది (1 కొరింథీ. 7:37).

ఇప్పుడు క్రైస్తవులుగా నున్న మనము దేవుని రాజ్యమును, మన కొరకైన దాని విలువను, యేసును మన జీవితములను నడిపించనీయుటవలన మనభవిష్యత్తులను గూర్చి మనము విన్నప్పుడు ఆయన మనకు ప్రభువు కావలెనని నిశ్చయించుకొంటిమి. మనము మారుమనస్సు

పొందినపుడు క్రొత్త నిబంధనను అంగీకరించియుంటిమి (2 కొరింథీ. 7:10; హెబ్రీ. 8:10). యేసు సారూప్యములోనికి మార్పు చెందవలెనని నిర్ణ యించుకొంటిమి, నీతిని జరిగించితిమి (రోమా. 8:29; 1 యోహాను 3:7) అయిన ప్పటికిని, యేసు సంపూర్ణముగా మన జీవితములను, ప్రవర్తనను ప్రభావితము చేయు టలో కొన్ని అడ్డంకులున్నవని చాలా మంది క్రైస్తవులు ఒప్పుకొందురు. బహుశా యేసు మనలను ఏలునప్పుడే సమస్తమును క్షేమముగా నుండునని మనము అంగీకరింతుము. కాని ప్రస్తుత పరిస్థితులలో మనము కోరిన స్థాయిలో మన జీవితములలో దేవుని రాజ్యమును రానీయలేక పోవుచున్నాము. నిజముగా, ప్రస్తుతమున పౌరసత్వమునకు, స్వాస్థ్యమును పొందిన తర్వాత పౌరసత్వమునకును మధ్యగల యొక్క గొప్ప భేదమే మనగా, మనము నివాసముగా ధరించుకొను వేరు వేరు శరీరములే. ప్రతీ విషయములోను మన బ్రతుకులను యేసును ఏల నియ్యని న్యాయ సమ్మతమైన అడ్డంకు మన స్వంత శరీరమే.

ఇది మనలను ఆశ్చర్యభరితులను చేయజాలదు. ఏలయనగా ఆదాము హవ్వలు తమ భౌతిక దేహములలో నుండగా మంచి చెడ్డల తెలివిని జ్ఞానమును పొందక పూర్వము నెరవేర్చబడ కుండా దేవుని చిత్తమును ఆపగలుగునదేదియు వారి శరీరములో లేదు అని జ్ఞాపకము చేసికొని యుంటిమి. మంచిని, చెడును గ్రహించగల తెలివిని జ్ఞానమును మానవులు పొందిన తరువాత మన శరీరములు అడ్డంకుగా తయారైనవని భౌతిక మరణము అను ఆశీర్వాదమును మనము పొందునట్లు మానవు లను జీవవృక్షము నుండి దేవుడు వేరుచేయుటకు ఈ తెలివి జ్ఞానము పొందుటయే తగినంతహేతువు (ఆది. 3:22-24). దురాశకులోనగు స్వభావమును మనము కలిగి యున్నాము తత్ఫలితముగా, మన దురాశకు లోనగుటకు మన శరీరములను ఆస్పదము చేసికొనకుండ ఎంతో జాగ్రత్తగా ఉండవలసియున్నది. అయినను, ఎన్నిమారులు మన దురాశకు మన శరీరమును ఆస్పాదము చేయుచున్నాయో అన్ని మారులను మనము ఎరుగకపోయి పాపములో పడిపోయిన వారముగా మనలను మనమే కొన్ని మారులు కనుగొనుచున్నాము (రోమా. 8:21-25, 13:14; యాకోబు 1:13-15)చదువుము.

"మీరు శోధనలో ప్రవేశించకుండునట్లు మెలకువగా ఉండి ప్రార్థన చేయుడి ఆత్మ సిద్ధమేగాని శరీరము బలహీనమని" చెప్పినది యేసే (మత్తయి 26:41). పాపము చేయుటకు సాకుగా కొందరు ఈ వచనమును ఎత్తి చెప్పుచుందురు. కాని అట్టి ఆలోచనా సరళిని గూర్చి మనము జాగ్రత్త పడవలసియున్నది. పరిశుద్ధాత్ముని యొక్క సహాయము ద్వారా శారీరక క్రియలను చంపునట్లు క్రైస్తవ జీవితము భూమి మీద పోరాటపరంపరమైయున్నదని (రోమా. 8:12,13) జ్ఞాపకము చేసికొనుడి. మన దేహములో జరిగింపబడిన క్రియలకు సమాధానము చెప్పవలసినవారమై యున్నాము. దేవుని రాజ్యమును మనము స్వతంత్రించుకొనవలసిన అవసరతను మనము గుర్తించి యుంటిమి. దేవుని రాజ్యము స్వతంత్రించుకొనుట అంటే దేవుని పరిపాలనను మన స్వంతముచేసి కొనుట. అయినను, రక్తమాంస శరీరము అడ్డంకులలో యొకటిగాన, దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనుటకు మన భౌతిక మరణము, తీర్పు కొరకు మనము ఎదురు చూడవలసి యున్నది. మన జీవితములను పూర్తిగా యేసును ఏల నిచ్చుటలో ఒక అడ్డంకుగా ప్రస్తుత శరీరమును తొలగించుటయే ఏకైక పరిష్కారమని లేఖనము చెప్పుచున్నది.

> *ఈ క్షయమైనది అక్షయతను ధరించుకొనినప్పుడు, ఈ మర్త్యమైనది అమర్త్యతను ధరించు కొనినప్పుడు,*
> *- విజయమందు మరణము మ్రింగివేయబడెను అని వ్రాయబడిన వాక్యము నెరవేరును.*
>
> *1 కొరింథీ. 15:54*

మన భౌతిక దేహములతో పాటు యేసు పరిపాలనకు మనము సంపూర్ణముగా లోబడుటలో ప్రతిబంధకములైనవి మరొక మూడు న్యాయసమ్మతమైన అడ్డంకులు గలవని మనలో చాలా మంది అంగీకరింతురు. వారెవరనగా సాతాను, లోకములోని పాపులు మరియు సంఘములోని దుర్నీతిపరులు. యేసు తిరిగి వచ్చునప్పుడు వీరిలో ఒక్కొక్కరు ఏలాగు తొలగింపబడుదురో మనమిప్పుడు చూచెదము. ఈ నాలుగు అడ్డంకులను, ఒకవేళ యింకేమైనను ఉండినయెడల, అవియును తొలగింపబడు నందువలననే పరలోకములో మనము చేయగోరు మంచినంతటిని చేయుటకు స్వాతంత్ర్యము కలిగియుందుము. మన చిత్తము సరియైనదని అనుకొనినయెడల నిత్యముగా దేవుని పరిపాలనను మనస్వంతము చేసికొందుము. స్వతంత్రించుకొనుట యనగా "మనము స్వంతముగా కలిగియుండట" అని అర్థమైనందునను, రాజ్యము పరిపాలనను సూచించుచున్నందువలనను, దేవుని రాజ్యమును మనమును స్వతం త్రించు కొందుమని చెప్పగలము. నిరంతరము దేవుడు మన జీవితములను ఏలునట్లు ఆటంకముగా నున్న సాతానును, వాని దూతలను యేసు రెండవమారు వచ్చునప్పుడు తొలగించునని ఈ క్రింది లేఖనము ప్రకారము గ్రహించగలము (ప్రకటన 20:10).

> *అప్పుడా ధర్మవిరోధి బయలుపరచబడును. ప్రభువైన యేసు తన నోటియూపిరిచేత వానిని సంహరించి తన ఆగమన ప్రకాశముచేత నాశనముచేయును. నశించుచున్నవారు తాము రక్షింపబడుటకై సత్యవిషయమైన ప్రేమను అవలంబింపక పోయిరి గనుక. వాని రాక అబద్ధ విషయమైన సమస్త బలముతోను, నానావిధములైన సూచక క్రియల తోను, మహత్కార్యములతోను... 2 థెస్స. 2:8,9*

"గర్జించు సింహము వలె ఎవరిని మ్రింగుదునా" యని సాతాను తిరుగుచుండగా క్రైస్తవులమైన మనము విశ్వాసమందు స్థిరులమైయుండి సాతానును ఎదిరించగలము (1 పేతురు 5:8,9). కాని కొన్ని విషయములలో మన విశ్వాసము బలహీనముగానున్నది. అప్పుడే సాతాను మరియు వాని తంత్రములు ఒక ఆటంకముగా నుండి, రాజ్యమును పూర్తిగా కలిగియుండనీయవు. సాతాను పరలోకము (నుండి వెళ్లగొట్టబడినవాడును) నకు వెళ్ళుటకు యోగ్యతలేనివాడును, నరకమునకు తప్ప మరెక్కడికినీ పోలేనివాడును ఐనందున యేసు వచ్చు పర్యంతము మన చుట్టును

వ్రేలాడుచున్నాడు దేవుని రాజ్య మును మనము స్వతంత్రించికొనునట్లు మనకున్న ఆటంకము లన్నింటిని తొలగించు నట్లు యేసు రాకడ కొరకు మనము ఎదురు చూచుచున్నాము.

యేసు రాకడ, తీర్పు తొలగించివేయు మరియొక ఆటంకమేమనగ, లోకములోని పాపులు. జీవించుటకు మేలుకరమైన స్థలముగా లోకమును చేయుటకు మనము ప్రయత్నించవచ్చును కాని అది ఎంతో కాలము మంచిగా నుండదు, ఈ లోకపుజారులు, లోభులు, దోచుకొనువారు, విగ్రహారాధికులు మొదలగు వారితో సాంగత్యము చేయని యెడల లోకములో నుండి వెళ్ళి పోవలసివచ్చునని పౌలు చెప్పెను (1 కొరింథీ. 5:10). అవినీతిపరుల చేత న్యాయ వ్యవస్థ జరిపింపబడుచున్నదని కూడా ఆయన గుర్తించి నాడు (1 కొరింథీ. 6:1). చెడు చేయుటకు సాకుగా లోకపు అవినీతిని క్రైస్తవులు వాడుకొనరాదు. కాని పౌలు చెప్పినట్లు *"మూర్ఖమైన వక్రజనము మధ్య, నిరపరాధు లును నిష్కళంకులును అనింద్యులునైన దేవుని కుమారులగునట్లు సణుగులును సంశయములను మాని, సమస్త కార్యములను"* చేయవలసియున్నది (ఫిలిప్పీ. 2:14,15).

చరిత్రలో కొన్ని సందర్భములందు మత సంబంధమైన మనుష్యులు చేసియున్న ట్లుగా, మనము కూడా సమాజము నుండి దూరముగా పోవలసిన అవసరము న్నట్టుగా కొన్ని మారులు మనకు అనిపించవచ్చు. బౌద్ధులు సన్యాసమును అనుసరించగా, కేథలిక్‌లు లోకములోని పాపుల నుండి దూరముగా పోవుటకు వారి ఆశ్రమములందు ఏకాంత వాసముచేయుచున్నారు. యేసు మనలను ఏలుటలో మనకు లోకములోని ప్రజలు ఆటంకమైనవారైనను క్రైస్తవులమైన మనము వారికి జ్యోతులు కావలసియున్నది. యేసు వచ్చినపుడు యీ ఆటంకము కూడా లేకుండా పోవును. యేసు వచ్చు పర్యం తము పాపులు, రాజ్య కుమారులును కలిసే జీవించవలసియున్నది కాని ఆయనరాకడ సమయములో, యేసు చెప్పిన గురుగులు అను ఉపమానము ప్రకారము విశ్వాసులైన క్రైస్తవుల జీవితములకు ఆటంకము లేకుండా శాశ్వతముగా పాపులను ఆయనతొలగించి వేయును (మత్తయి 13:30, 25:32,33). సంఘమునకు వెలుపటి పాపులందరిని సూచించు గురుగులు ఏకముగా సమకూర్చబడి నరకములోనికి పంపివేయబడును (మత్తయి 13:40).

సంపూర్ణమైన దేవుని నడిపింపులో నుండనీయుటకు న్యాయ సమ్మతమైన యింకొక ఆటంకము మాత్రమే మిగిలినది. వారు సంఘములోని " ఆటంకములగు సకలమైన వారును, దుర్నీతిపరులు" నై యున్నారు (మత్తయి 13:41). *"వీరు నీళ్ళులేని బావులును, పెనుగాలికి కొట్టుకొనుపోవు మేఘములునైయున్నారు వీరికొరకు గాంఢాంధ కారము భద్రము చేయబడియున్నది"*(2 పేతురు 2:17). *"వారు మతభేదములు కలిగించు మనుష్యులు (తీతు. 3:10,11). "మీరు నేర్చుకొనిన బోధకు వ్యతిరేకముగా భేదములను, ఆటంకములను కలుగజేయువారు... తమ కడుపుకే వారు దాసులువారు ఇంపైన మాటల వలనను, ఇచ్చకముల వలనను నిష్కపటుల మనస్సులను మోస పుచ్చుదురు"* (రోమా. 16:17,18). సంఘ సభ్యులై యుండియు *"వారు జారులు, లోభులు, విగ్రహారాధికులు, తిట్టుబోతులు, త్రాగుబోతులు, దోచుకొను వారునై యుండినవారు."* వెలి వేయునంత వరకును సంఘము అట్టివారి విషయములో క్రమ శిక్షణ అమలు జరుపవలసియున్నది. అయితే వారు మన క్రైస్తవ జీవితమునకుగొప్ప ఆటంకమైయున్నారు క్రైస్తవులలో కొందరు తమ సహోదరులకు అడ్డమైనను, ఆటం కమైనను కలుగజేయుదురు. ఏలయనగా వారు సంఘమునకే తీర్పు తీర్చు పాత్రను వహించుదురు (రోమా. 14:13). మారుమనస్సు పొందనియెడల సంఘములో నుండి యీ ఆటంకములగు సకలమైన దుర్నీతి పరులును తొలగింపబడి అగ్ని గుండములో పడవేయబడుదురు. "అక్కడ ఏడ్పును, పండ్లుకొరుకుటయు" ఉండును (మత్తయి 13:41,42). ఈ క్రింది మాటలను అపొస్తలుడైన పేతురు చెప్పినాడు.

> *తీర్పు దేవుని ఇంటియొద్ద ఆరంభమగు కాలము వచ్చి యున్నది అది మన యొద్దనే ఆరంభమైతే దేవుని సువార్తకు అవిధేయులైన వారి గతి యేమవును? మరియు నీతిమంతుడే రక్షింపబడుట దుర్లభమైతే భక్తిహీనుడును పాపియు ఎక్కడ నిలుతురు?* *1 పేతురు 4:17, 18*

మన ఆత్మలతో సహకరించుటకు యిష్టపడు దేహములతో యేసు వచ్చినపుడు మనలను లేపును. తన నోటి వూపిరిచేత సాతానును, వాని అనుచరులను, ఆయన నరకములోనికి త్రోసివేయును. యేసు లోకమునకు తీర్పు తీర్చి, పాపులనందరిని నిత్యముగా నరకములోనికి పంపివేయును. సంఘములోనుండి సకలమైన ఆటంక ములను, దుర్నీతిపరులను తొలగించి వేయును. మన యొక్క చిత్తము సరియైనదైన యెడల, మన జీవితములను దేవుని ఏలనియ్యకపోవు ఆటంకములేవియు ఉండబోవు. దేవుని రాజ్యమును మనము స్వతంత్రించుకొను విధానములలో (ఆచరణ యోగ్యమైన) నిజముగా ఇదియొక అనుభవనీయమైన మార్గములలో ఒకటైయున్నది.

విశ్వాసులైన క్రైస్తవులు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనెదరని లేఖనములు తేటగా చెప్పుచున్నవి. స్వతంత్రించుకొనుట అనగా "మనకు స్వంతముగా కలిగి యుండుట" అని భావము. వాస్తవమునకు రాజ్యము అనుమాట సార్వభౌమాత్వాధి కారమును సూచించును. యేసు రెండవమారు వచ్చునపుడు మన యొక్క పున రుత్థానము యేసు యొక్క తీర్పు అను వాటి ద్వారా యధార్థమైన ఆటంకములన్నియు తొలగింపబడినయెడల నిత్యము దేవుని చిత్తము పూర్తిగా మన జీవితములలో నెరవేర్చ బడకుండ మనలను అడ్డుకొనునదేమి? అనుభవనీయమైన ఒకరీతిలో యిది మనకు తెలుపు భావమేమనగా, శాశ్వతముగా మనము దేవుని పరిపాలనను మన స్వంతము చేసుకొందుము. యేసు రెండవమారువచ్చి, యధార్థమైన ఆటంకములన్నింటిని తొలగించివేసినపుడు మనకొరకిది నెరవేర్చబడును. బహుశా, మన చిత్తము సక్రమ మైనది కాని యెడల మనకొరకు తొలగింపబడని ఒక ఆటంకముగా అది యుండును. దేవుని రాజ్యమును మనము స్వతంత్రించు

కొనలేము. అట్టి సందర్భములో మనము కూడా దుర్నీతిపరులు, ఆటంకపరులును అగువారితో పాటు దేవునిరాజ్యములో నుండి తొలగింపబడుదుము. మన చిత్తమిపుడు సరియైనదని నమ్ము చున్నాము. ఇతరమైన ఆటంకముల విషయములను యేసు చూసుకొనుటకు రెండవ మారు వచ్చునంత వరకు మన చిత్తమును సరియైనదిగా ఉండునట్లు చూసుకొందము.

> *అప్పుడు నీతిమంతులు తమ తండ్రి రాజ్యములో సూర్యునివలె తేజరిల్లుదురు. చెవులుగలవాడు వినునుగాక.* *మత్తయి 13:43*

## చర్చ కోసం ప్రశ్నలు

1. స్వతంత్రించుకొనుట, వారసుడు అని తర్జుమా చేయబడిన గ్రీకు పదములు బైబిలులో ఎట్లు ప్రయోగింపబడినవి?
2. రాజ్యము అని తర్జుమా చేయబడిన గ్రీకు పదము యొక్క మూలభావమేమి?
3. క్రీస్తునందు ఇప్పుడు మనము కలిగియున్న దేవుని రాజ్య పౌరసత్వమునకును, రాజ్యమును స్వతంత్రించుకొనిన తరువాత దానికిని భేదమేమి?
4. దేవుని రాజ్యమును స్వతంత్రించుకొన నిరీక్షించువారు కేవలము ఎవరు?
5. ఏ విధముగా క్రీస్తుసంఘము దేవునిరాజ్యము లోనికి ప్రవేశము?
6. దేవుని రాజ్యము భూమి మీదకి ఎట్లు వచ్చియుండెను?
7. ఎల్లవేళలా మన జీవితములను సంపూర్ణముగా ఏలనీయక మనలను ఆటంక పరచు న్యాయ సమ్మతమైన అడ్డంకులను నాల్గింటిని పేర్కొనుము? ఇతరమైనవి గలవని నీవు అనుకొనుచున్నావా?
8. మన స్వంత దేహములే ఒక ఆటంకముగా వర్గీకరింపబడుటకు ఏమి సంభవించినది?
9. మన శరీమునకున్న ఆటంకపరచగల శక్తికి పరిష్కారమేమి?
10. మన జీవితములను దేవుడు పాలింపనీయక ఆటంకములుగా నున్న సాతానును, వాని అనుచరులను యేసు ఎప్పుడు తొలగించివేయును?
11. ఎందువలన క్రైస్తవులు లోకములోనుండి తమ్మునుతాము దూరపరచు కొనరాదు?
12. ఆటంకముగానున్న లోకములోని పాపులను యేసు ఎప్పుడు తొలగించును?
13. యేసు మనలను ఏలనీయకుండునట్లు సంఘములోనున్న ఆటంకపరులను, దుర్నీతిపరులను కొన్ని మారులు ఎట్లు ఆటంకముగా నుందురు?
14. తీర్పు ఎక్కడ ఆరంభమగునని పేతురు చెప్పెను?
15. దేవుడు మన జీవితములను ఏలుట అనునది మనచిత్తమై అన్ని ఆటంకములు తొలగింపబడుట మనలను ఎట్లు ప్రభావితము చేయును?
16. మనకున్న ఆటంకములను తొలగించుట మరియు దేవుని రాజ్యము అను మన స్వాస్థ్యమునకు మధ్య సంబంధమును వివరింపుము?